


# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

**MARCH - 2017**

సంవత్సర చందా రూ. 50/-

## టి.వి. ద్వారా క్రీస్తు సంఘముల సువార్త పరిచర్యలు

**సత్యవాణి**

| | | |
|---|---|---|
| ఆదివారం సాయంత్రం | : | 6.00 గంటలకు శుభవార్త |
| బుధవారం సాయంత్రం | : | 6.30 గంటలకు రక్షణ |
| గురువారం మధ్యాహ్నం | : | 2.30 గంటలకు రక్షణ |
| ప్రతిరోజు ఉదయం | : | 7.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రతిరోజు మధ్యాహ్నం | : | 3.30 ని॥ కాంతి ఛానల్‌లో |
| ప్రసంగీకులు | : | జాషువా గూటం |
| | | రిక్కీ గూటం |
| | | రోనీ గూటం |

**Youtube లో satyavanichurchofchrist.com**

పై కార్యక్రమములను చూడండి

మీ బంధుమిత్రులను కూడా ప్రోత్సహించండి.

ఉచిత బైబిలు కోర్సు కొరకు మాకు ఈరోజే వ్రాయండి

**SATYA VANI**

**P.O.BOX. 80, KAKINADA**

**PIN : 533004. Ph : 0884 - 2363722**

**98489 98547, www.satyavanicoc.com**

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.o. Box-80, Kakinada,A.P. 533 001

Ph : 0884 - 2363722, Cell:98489 98547

Editor :

**JOSHUA GOOTAM**

*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 37 | మార్చి - 2017 | సంచిక - 8


## దేవుని మనమేల సేవింపవలెను?

## (Why God should be served?)

భక్తిహీనత ప్రబలియున్న రోజులలో మనము ఈనాడు నివసించు చున్నాము. దేవుడున్నాడా? ఆయనను సేవించుటలో మనకు కలసివచ్చేదేమిటి? అసలు దేవుని మనమెందుకు సేవించవలెను?అనే ప్రశ్నలను నేటి ప్రజలు పదేపదే అడుగు చున్నారు. అందువలన బైబిలు బయలు పరచు నిజదేవుడైన యెహోవా దేవుని మనమెందుకు సేవించవలెనో ఈరోజు తెలుసుకొనుటకు ప్రయత్నము చేయు దుము.

దేవుడు ఈ విశ్వమంతటిలోను ఉన్న ఆత్మయైయున్నారు. ఆయన నిత్యుడు,సర్వశక్తిమంతుడు,అమితజ్ఞాని. యెహోవా దేవుడు పరిశుద్ధుడు, నీతిమంతుడు,యథార్థవంతుడు,ఆయన కరుణగల దేవుడు. ప్రేమాస్వరూపి. అందువలన దేవుని తత్వమును బట్టియే ఆయన పూజార్హుడు. అందువలన కీర్త నీయుడైన యెహోవాకు నేను మొర పెట్టుదునని భక్తుడైన దావీదు పలికెను (కీర్తన 18:3). యెహోవా దేవుడు ఆయన ఉనికినిబట్టి, నహాజత్వమును బట్టి కీర్తనీయుడు, పూజార్హుడు. దేవుడు మానవునికి ఇహలోక సఖసంపదలిచ్చి నను ఇయ్యక పోయినను ఆయన కొని యాడబడదగిన వాడని యోబుగ్రంథము మనకు బోధించుచున్నది.

యెహోవాదేవుడు స్వార్థపరుడై నందువలన ఆయన మానవుల సేవ కోరుటలేదని మనము గమనించవలెను.

ఆయన అనంతమూర్తియైనందు వలన మానవులు చేయు ఆరాధనను బట్టి ఆయన అభివృద్ధి జెందువాడు కాదు. మానవులు దేవుని ఎంత ఎక్కువ ఆరాధింతురో దేవుని మహిమ అంత ఎక్కువగుననుకొనుట సత్యము కాదు. దేవుని మహిమ అనంతమైనది. అది ఆయన సహజ లక్షణము. అందుకే యేసు క్రీస్తు ఇట్లు ప్రార్థించెను. "తండ్రీ,లోకము పుట్టక మునుపు నీయొద్ద నాకు ఏమహిమ యుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము"(యోహా17:5). మానవుల పరిచర్య వలన యెహోవా మహిమ అభివృద్ధి జెందునట్టిదికాదు. లోకము పుట్టకమునుపే ఆయన మహిమ గలవాడు.

దేవుడు ప్రేమయై యున్నాడు గనుక మానవులు నిజ సంతోషమును కలిగి యుండవలెనని ఆయన ఆశించు చున్నారు. అందువలన మానవులు ఆయనను సేవింపవలెనని ఆయన కోరు చున్నారు. మనము అందునిమిత్తమే చేయ బడితిమి(ప్రసంగి12:13). సర్వశక్తుడైన దేవుని ఆజ్ఞలకు లోబడకుండా ఎవడును యథార్థ సంతోషమును పొందనేరడు.

దేవుడు మన సృష్టికర్త,మనము ఆయనచే సృజింపబడిన వారము గనుక దేవుని మనము పూజింపవలెను. ఆత్మీయ ముగా మనము దేవుని స్వరూపమందు చేయబడితిమి(ఆది1:26). శారీరకముగా మనము ఆదామునుండి కలిగివారము. ఆదామును దేవుడు మంటిలోనుండి తయారుచేసెను. అందువలన"యెహోవా యే దేవుడని తెలుసుకొనుడి,ఆయనే మనలను పుట్టించెను(మనలను మనమే సృజించుకొనలేదు). మనము ఆయన వారము" అని దావీదు మహారాజు పలికెను(కీర్తన100:3). కుమ్మరివానికి తాను చేసిన పాత్రలపై ఎట్టి హక్కు యున్నదో దేవునికి మనపై అట్టిహక్కు ఉన్నది(రోమా 9:12).

మానవులు తాము ఉన్న హీన స్థితిని బట్టి తమ్మును తాము దేవునికి సేవ కొరకు అర్పించుకొనవలసి యున్నది. బాధ్యత యుక్తవస్సు గల వారందరు పాపులు. మనము పాపము చేయలేదని చెప్పుకొనిన యెడల దేవునినే అబద్ధకు నిగా చేయువారమగుదుము(1 యోహాను 1:10). మనము పాపులముగా జన్మించ. లేదుగాని వయస్సు పెరిగేకొలది శారీర బలహీనతలకు లొంగి దేవుని నుండి తొలగిపోవుటవలన పాపులమైతిమి. మనము పాపమునకు అలవాటు పడిపోయినందున దానికి దాసులమైతిమి అందుకే పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని యేసు చెప్పెను (యోహాను 8:34). అందువలన ఈ ఘోర దాసత్వము నుండి మనము విడు దల పొంది బయట పడవలెనంటే పాపమునకు విరుగుడైన పరిశుద్ధ దేవుని

చెంత జేరి ఆయనకు దాసులమగుట మేలని మనకు గ్రహింపు కావలసి యున్నది. ఆ పరిశుద్ధ దేవుడొక్కడు మాత్రమే మనలను పాపపు బానిసత్వమునుండి విడిపించగలవాడు (రోమా6:17,18). మనము దేవస్వభావ మందు పాలివారము కాగల్గునట్లు దేవుని సేవించవలెను (పేతురు1:4).

సంతోష జీవితమును జీవించుటకుగాను మానవులు దేవుని సేవించవలెను. క్రైస్తవజీవితమంతయు శోధనలు, శ్రమలు మాత్రమేనని అపవాది అబద్ధ ప్రచారము చేయుచున్నాడు. క్రీస్తును సేవించుటలో కొన్నిశోధనలు రావచ్చును, నిజమే. క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుకనుద్దేశించు వారందరు హింస పొందుదురనునది నిజమే(2 తిమోతి 3:12). అయినను అట్టివారు ఈలోకమందును,పరలోకమందును పొందు బహుమానములు కలవు. స్వాతికులు ధన్యులు,వారు భూలోకమును స్వతంత్రించుకొందురు అని మన రక్షకుడు వాగ్దానము చేసెను(మత్తయి 5:5). ఈ లోకస్థులెవరు ఎరుగనిరీతిగ క్రైస్తవులు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానమును కలిగియుందురు. పాపమువలన కలుగు సుఖము తాత్కాలికమైనది. అందువలన మోషే అల్పకాలము పాపభోగము అనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించెను(హెబ్రీ 11:26). ఇంకొక మాటలో దుర్మార్గుల జీవితము కఠోరమైనది. శాంతవర్తనమును వారెరుగరు. అయితే నిజదేవుని సేవించువారు క్రీస్తు యేసునందలి శాంతిసమాధానముల ననుభవింతురు.

దేవుడొక్కడే న్యాయవంతుడు. ఈ లోకములో న్యాయము తీర్చబడుట దుర్లభమని యెరిగి మానవులు దేవుని సేవించవలెను. భక్తిహీనులు క్షేమముగా యుండుట చూచి దావీదుతాను దేవునికి చేయు సేవ వ్యర్థమనుకొనెను(కీర్తన73:13). అతడు దేవుని పరిశుద్ధస్థలములోనికి పోయి వారి నిజస్థితిని తెలుసికొను వరకు అది అతనికి అయ్యాన కరముగా యుండెను(కీర్తన73:17). మనము చేయు ప్రతి పనిని బట్టి దేవుడు మనకు తీర్పు తీర్చునని మానవులు ఎందుకు గ్రహించలేకపోవుచున్నారు? వారి ఆత్మీయ క్షేమము ఈ లోక సంపదలపై ఆధారపడి యున్నట్లు వారెందుకు తలంచుచున్నారు? "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?" అని యేసు ప్రశ్నించెను(మత్తయి16:26). ఒకడు ఈలోకములో ఎంత సంపాదించుకొనినను తన ఆత్మను పోగొట్టుకొనిన యెడల అతడు సంపాదించుకొనినది

శూన్యము. దీనిని నీవు గమనించుము. గనుక దేవుని సేవించుట మేలని యోచించుము.

తరువాత, నిత్యజీవమును పొందుటకు మానవులు దేవుని సేవించవలెను. మానవులు పాపము చేయుట వలన పాపము ఈలోకమందు ప్రవేశించెను. పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపా వరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్యజీవము(రోమా 6:23). "మనుష్యుని ద్వారా మరణము వచ్చెను. గనుక మనుష్యునిద్వారానే మృతుల పునరుత్థానము కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు"(1కొరింధీ 15:21,22). అపవాదివలన మరణము ఈలోకమందు ప్రవేశించితే దానినుండి విడిపించి క్రీస్తునందు దేవుడు మనకు నిత్యజీవము నిచ్చుచున్నారు. అందుకే యేసుక్రీస్తు ఇట్లనుచున్నారు:"నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు;వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటి యున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"(యోహాను5:24).

నీవు క్రీస్తుద్వారా కలుగు నిత్య జీవమును పొందవలెనంటే యేసు దేవుని కుమారుడని విశ్వసించుము. "నేను ఆయననని మీరు విశ్వసింపని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురు"అని యేసు చెప్పుచున్నాడు (యోహాను8:24).

నీ పాపముల విషయమై మారు మనస్సు పొందుము. "మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును ఆలాగే నశింతురు"అని కూడ యేసు చెప్పుచున్నాడు(లూకా13:5). క్రీస్తునందలి నీ విశ్వాసమును మనుష్యుల యెదుట ఒప్పుకొనుము. నీవట్లు చేయని యెడల తండ్రియైన దేవుని యెదుట ఆయన నిన్ను ఎరుగనననును(మత్తయి10:33). తరువాత నీ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. ఆయన నిన్ను రక్షించి పరిశుద్ధాత్మ అను వరమును నీకనుగ్రహించును (అపో.కా2:38). మరణ పర్యంతము నమ్మకముగా ఆయనను నీవు సేవించిన యెడల నిత్యజీవ కిరీటాన్ని ఆయన నీకు బహుకరించును(ప్రకటన2:10).

# దేవుని శక్తి
## (The Power of God)

శక్తిని గూర్చి బలాన్ని గూర్చి ఎల్లప్పుడు పోరాడుచున్న ప్రపంచములో మనము ఈనాడు నివసించుచున్నాము. కొన్ని దేశములు వాటికున్న సైనిక,అర్థిక బలాన్నిబట్టి అవి శక్తివంతమైన దేశము లని పరిగణింపబడుచున్నవి.మరికొన్ని దేశములయితే వాటికున్న శక్తిని బట్ట బయలుగా చూపించుటలో నిమగ్నులై యున్నవి.అపొ.పౌలు రోమీయులకు ఒక పత్రికను ఇంచుమించు రెండువేల సంవత్సరముల క్రితము ఆ నాటి ప్రపంచము ఈనాడున్న పరిస్థితులను కలిగియున్న సందర్భములో వ్రాసెను. పౌలు క్రీస్తు సువార్తను అనేక స్థలములలో చాటించెను. దేవుని వాక్యమును ధైర్యముగా బోధించెను.గాని అప్పటికింక ను అతడు రోమాలో సువార్త ప్రకటించ లేదు.రోమీయులు వారికున్న బలాన్ని బట్టి,శక్తినిబట్టి గర్వించుచుండిరి.అందు వలన పౌలు,"నా వలన నైనంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించు టకు సిద్ధముగా ఉన్నాను.సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను,ఏల యనగా నమ్ము ప్రతివానికి రక్షణ కలుగు జేయుటకు అది దేవుని శక్తియైయున్నది" యని వారికి తెలియజేసెను(రోమా1:15, 16).మీరు శక్తినిగూర్చి వినాలని కోరు చున్నయెడల,ఉన్న శక్తులన్నిటికంటె మహా శక్తి యిదిగో,యిది దేవుని శక్తి!పాపములో నశించుచున్నవారిని రక్షించునట్టి దేవుని శక్తియగు సువార్త యిది.చనిపోయి, సమాధిచేయబడి,మృతులలో నుండి తిరిగి లేచిన యేసుక్రీస్తు యొక్క శుభవార్త ఇదిగో.యిదే దేవుని శక్తి!

### భౌతిక శక్తి

దేవుడు సర్వశక్తిమంతుడనియు, సమస్తాధికారమునకు ఆధారభూతు డనియు మనము చెప్పుకొనుచూ యుంటాము;అది సత్యమే.ఆకాశము నంటుచున్నట్లుగుపడుచున్న పెద్దపెద్ద పర్వ తములు ఆయన శక్తిని మనకు వర్ణించ గల స్వల్ప చిహ్నాములు మాత్రమే.భూమిని కంపింపజేయు ఉరుముల ధ్వని దేవుని స్వరము యొక్క స్వల్ప అనుభూతి మాత్రమే.ఈ విశ్వమును,దానిలో యున్న గ్రహములన్నియును వాటికవే చలించుచు ఒకదాని కొకటి ఆకర్షణశక్తిని కలిగియు న్నవంటే,అదియును దేవుని శక్తియొక్క చిన్న ఉదాహరణమాత్రమే.అందుకే"ప్రప ంచములు దేవుని వాక్యము వలన నిర్మాణ మైనవనియు,అందునుబట్టి దృశ్యమైనది కనబడు పదార్థములచే నిర్మింపబడలేద నియు,విశ్వాసము చేత గ్రహించుకొను చున్నాము"అని హెబ్రీ11:3లో పౌలు పలి

కెను. అయితే మానవుల ఆత్మలను రక్షించుటకు దేవుడు వినియోగించిన సాధనములు యివి కావు. రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది.

భౌతికశక్తి, ఆత్మీయశక్తియను రెండు శక్తులున్నవి. ఒక వస్తువును ఒక చోటనుండి మరియొకచోటకు మార్చవలె నంటే భౌతికశక్తి అవుసరము. అయితే రక్షణ సంకల్పములో దేవుడు భౌతిక శక్తిని వినియోగించుటలేదు. మానవాత్మలను రక్షించునిమిత్తము ఆయన వినియోగించు శక్తి మానసికమైనది, ఆత్మీయమైనది. క్రీస్తును గూర్చిన సువార్తయే ఆయన వినియోగించు శక్తి. అది మానవుల హృదయములను మార్చునట్టిది గనుక అది దేవుని శక్తియై యున్నది.

## సువార్తలో శక్తి

నమ్ము ప్రతివానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది. సువార్త యనగా క్రీస్తుయొక్క మరణసమాధి పునరుత్థాన వాస్తవములు. దేవుని మాటలలో శక్తి యున్నది. అందువలననే క్రీస్తుయొక్క సువార్త సర్వలోకమునకు సర్వసృష్టికి ప్రకటింపబడవలెనని ప్రభువు ఆదేశించారు.

దేవుని వాక్యములో శక్తి యున్నది. ఆదియందు దేవుడు భూమ్యాకాశములను భూమిపైనున్న వాటన్నిటిని సృజించెను. ఆయన అప్పుడు వినియోగించిన శక్తి యేమిటి? ఆయన మాట పలుకగా సమస్తమును కలిగెను. "నా మాట అగ్నివంటిది కాదా?....... బండను బద్దలుచేయు సుత్తివంటిది కాదా?"యని అందుకే ఆయన యిర్మియా 23:29లో పలికెను. దేవుని వాక్యము పాపియొక్క బండహృదయమును బద్దలు చేసి అతని పాపమును ఒప్పింపజేయు శక్తి కలిగినట్టిది. "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముకలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగును విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది"యని హెబ్రీ4:12లో వ్రాయబడి యున్నది.

## యేసుమాటలో శక్తి

యేసు దేవుని కుమారుడు గనుక ఆయన మాటలలో శక్తియున్నది. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. ఆయన ఈ లోకములో యున్నప్పుడు తన నోటి మాటచేత అనేక అద్భుతములను చేసెను. శతాధిపతి యొకడు తన దాసుని స్వస్థతను కోరుచు యేసునొద్దకు వర్తమానము పంపెను. నీవు నా యింటిలోనికి వచ్చుటకు నేను పాత్రుడను కాను. అయితే మాటమాత్రము సెలవిమ్ము, అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడునని అతడు యేసును వేడు

కొనెను.ఆయన మాట సెలవియ్యగా ఆ దాసుడు స్వస్థపరచబడెను(లూకా7:1-10).ఒకనాడు జనులు పక్షవాయువుతో మంచముపట్టియున్న యొకని ఆయన యొద్దకు తీసికొనివచ్చిరి.ఆయన ఆ పక్ష వాయువు గల వానిచూచి నీవులేచి నీ మంచమెత్తుకొని నీయింటికి పొమ్మని చెప్పగా వాడులేచి తన యింటికి వెళ్ళెను. జనులు అది చూచి భయపడి మనుష్య లకట్టి అధికారమిచ్చిన దేవుని మహిమ పరచిరి(మత్తయి9:1-7).యెరూషలేములో బేతెస్థ అను కోనేటివద్ద ముప్పదియెనిమిది ఏండ్లునుండి వ్యాధిగల ఒక మనుష్యుడు ండెను.అతడు స్వస్థపడగోరుచున్నాడని ఆయన యెరిగి,నీవు లేచి నీపరుపెత్తుకొని నడువుమని వానితో చెప్పగా వెంటనే వాడు స్వస్థతనొంది తన పరుపెత్తుకొని నడిచెను(యోహాను5:2-8).

## ప్రేమలో శక్తి

ఇవన్నియు యేసు భూమిపై జీవించియున్నప్పుడు ఆయన దేవుని కుమారుడని జనులు విశ్వసించునట్లు చేసెను.కాని ఇప్పుడు నమ్మువానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియై యున్నది.క్రీస్తు మృతులలో నుండి విజే యుడై లేచినప్పుడు ఆయన తన అపొస్త లులకిట్లు ఆజ్ఞాపించెను:"మీరు సర్వలోక మునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రక టించుడి.నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును;నమ్మని వానికి శిక్ష విధింపబడును"(మార్కు16:15-16).

సువార్తలో దేవుని ప్రేమ మనకు బయలుపరచబడుచున్నది గనుక అది దేవుని శక్తియై యున్నది. "దేవుడు లోకమును ప్రేమించెను,కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను"(యోహాను 3:16).దేవుడు తన ఒకే ఒక్క కుమారు డగు యేసుక్రీస్తును మన పాపముల నిమి త్తము బలిగా అర్పించి మన యెడల తన ప్రేమను నిరూపించెను.దేవుని కుమారుని యందలి విశ్వాసము ద్వారా మనము రక్షింపబడగల్గునట్లు ఆయనను మన పాప ప్రాయశ్చిత్తార్ధబలిగా చేసెను.మన మింకను పాపములో యుండగనే క్రీస్తు మనకొరకు చనిపోయెను, సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి లేచెను.అందువలననే క్రీస్తు సువార్త ప్రేమ నుచాటించే శుభవార్తయై యున్నది.

యేసు రక్తములో శక్తియున్నది. దేవుని నీతి ఒక పరిపూర్ణ బలియాగమును కోరెను.ఏలయనగా రక్తము చిందింప కుండ పాపక్షమాపణ కలుగదు(హెబ్రీ9: 22).పాపరహితమైన తన జీవితమును, నిర్దోషమును నిష్కళంకమునైన తన పవిత్ర రక్తమును యేసుక్రీస్తు మనకొరకు బలిగా

అర్పించెను. తన స్వరక్తముతో దేవుని అతి పరిశుద్ధ స్థలములో ఆయన ప్రవేశించి మనకు నిత్యవిమోచనను సంపాదించెను. తన మరణములో ఆయన తన రక్తమును చిందించెను. మరియు పునరుత్థానము ద్వారా ఆయన అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశించి విమోచనను సంపాదించెను. అందువలననే సువార్తలో యేసుక్రీస్తు యొక్క మరణ,సమాధి,పునరుత్థానముల వాస్తవములు ఇమిడియున్నవి. గనుక సువార్త దేవునిశక్తియైయున్నది. సువార్తను నమ్ము ప్రతివానికి రక్షణ గలుగజేయు శక్తిదానిలో యున్నది.

యేసుక్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతుకోస్తు దినమున మొట్ట మొదటిగా లోకమునకు సువార్త ప్రకటింపబడెను. అపో. పేతురు మొదటి సువార్త ప్రసంగీకుడాయెను. తన మాటలను వినుచున్న యూదులతో అతడిట్లనెను: మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలుసికొనవలెను. వారు ఈ మాటలు విని విశ్వసించి సహోదరులారా,మేమేమి చేతుమని పేతురును, మిగిలిన అపొస్తలులను అడిగిరి. అందుకు పేతురు,మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడుపరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు అని వారికి చెప్పెను. ఆ దినమందు సువార్తను వినిన వారు సంతోషముతో బాప్తిస్మము పొందిరి. వారు యించుమించు మూడు వేలమంది. మరల కొన్ని రోజుల తరువాత సువార్త ప్రకటించబడగా అయిదువేల మంది బాప్తిస్మము పొందినట్లు మనము చూడగలము. క్రీస్తు యొక్క పునరుత్థాన శక్తిని వారు గ్రహించి తమ హృదయములను సువార్తకొరకు తెరచిరి. సువార్త యిచ్చు ఆజ్ఞాలకు లోబడిరి. తమ పాపముల నుండి రక్షింపబడిరి.

క్రీస్తు సువార్తకు నీ హృదయములో నీవు చోటిచ్చిన యెడల ఈరోజు కూడ నీవు దేవుని శక్తిని చూడగలవు. అంటే నీవింకను క్రీస్తునందు విశ్వాసివి కాని యెడల,ఆయన దేవుని కుమారుడని విశ్వసించవలెను. నీపాపముల విషయమై మారుమనస్సు పొందవలెను. క్రీస్తునందలి విశ్వాసమును మనుష్యులయెదుట ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను. అప్పుడు క్రీస్తు సిలువ మహిమను నీ జీవితములో నీవు పొందుదువు. నీవు దేవుని కుమారుడవై రక్షింపబడిన వారితో ప్రభువు సంఘముతో చేర్చబడుదువు. నిన్ను రక్షించుటకు సువార్తలో దేవుని శక్తి ఇంకను ఉన్నదని మరచిపోవద్దు సుమా!

# దేవుడు ఆస్వాదించు ఆరాధన

## (Worship in which God delight)

సరియైన రీతిలో చేయు ఆరాధన వలన దేవుడు ఆనందిచునని బైబిలు చెప్పుచున్నది. "భక్తిహీనులు అర్పించు బలులు యెహోవాకు హేయములు. యాధార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము"(సామె15:8). దేవునికి ప్రీతికరమగు ఆరాధన ఆత్మతోను సత్యముతోను ఉండవలెనని యేసు బోధించారు(యోహాను4:24).

అయితే మనుష్యులు చేయు ఆరాధనలన్నియు దేవుని చిత్తప్రకారము జరుగుటలేదు. దేవుని సంతోషపరచు ఆరాధనలో కొన్ని అంశములను దిగువ గమనించుము.

### ఆరాధనలో సత్యసంబంధము అవుసరము

మనము తండ్రియైన దేవుని ఆరాధించాలని యేసు చెప్పారు(యోహా 4:23,24). అనగా ఆరాధన మూర్తికిని ఆరాధికుని మధ్య ఒకసంబంధమున్నది. దేవునితో సన్నిహితసంబంధము కలిగి ఆయన కుటుంబములో యున్నవారే ఆయనను కొనియాడగలరు, సుత్తియించగలరు. అయితే దేవునితో సరియైన సంబంధము ఏర్పరచుకొనకుండగనే అనేకులు ఆయనను ఆరాధింపబూను కొంటారు. యిది విచారము. వారి ప్రయసములు వ్యర్థము.

### ఆరాధనకు సరియైన సిద్ధపాటు అవుసరం

దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలని యేసు చెప్పారు. ఆత్మతో ఆరాధించడం అంటే, హృదయముతో, మంచి మనస్సుతో ఆరాధించాలి. సరియైన స్వభావము కలిగియుండాలి. ప్రయోజన కరమైనదిగా యుండాలంటే దానికి సిద్ధపాటు అవుసరం. మనం ఉద్యోగం కొరకు, వివాహము, చదువు కొరకు మొ॥గ: వాటనేకముల కొరకు సిద్ధపడుదుము. అట్లే సర్వసృష్టికి కర్తయైన వాని సన్నిధికి వచ్చుటకు సిద్ధపాటు అవుసరం. దేవునితో మన కొరకు ఏర్పాటు చేయబడిన సమయం కొరకు సిద్ధపడాలి. ఆయన సన్నిధి పొందకముందు మన పాపముల నుండి వైదొలగాలి. మన హృదయములను శుద్ధిచేసుకొనాలి(హెబ్రీ 10:23). అప్పుడు దేవుని గూర్చి మాత్రమే మనం తలంచగలము.

### ఆరాధనకు విధేయత అవుసరం

మనం 'ఆత్మతోను' 'సత్యముతోను' ఆరాధించాలని యేసు కోరారు. సత్యము యెడల మనస్పందనపై మన ఆరాధన ఆధారపడి యుండును. దేవుని

ఆరాధించాలంటే ఆయన విధించిన షరతులను మనం అంగీకరించాలి. దేవుడు ఆత్మయై యున్నారు. ఆత్మీయ విషయములను గూర్చి మనకున్న అనుభవం సంకుచితము. దేవుని ఆనందపరచేవిధముగా ఆరాధించాలంటే దానిని ఆయనే మనకు చూపించియుండాలి. క్రొత్తనిబంధనలో ఆరాధన చేయుమాదిరి మనకున్నది. లేఖనములను అతిక్రమింపకూడదని మనకు తెలియజేయబడియున్నది (1కొరింథీ4:6). దేవుని యొక్క సార్వభౌమత్వాన్ని అంగీకరించాలని ఆరాధనత కోరుచున్నది. నాకేది యిష్టమో కాదుగాని దేవుని కేది యిష్టమో దానిని ఆరాధనలో తెలుసికోనాలి. అట్టి ఆరాధన దేవునికి ప్రీతికరమగును.

– బాబీడోక్రి

## నీ నామమును సుత్తించెదను

### (I will praise Thy Name)

"యెహోవా నీవే నా దేవుడవు. నేను నిన్ను హెచ్చించెదను, నీ నామమును సుత్తించెదను. నీవు అద్భుతములు చేసితివి సత్య స్వభావము ననుసరించి నీవు పూర్వకాలమున చేసిన నీ ఆలోచనలు నెరవేర్చితివి"(యెషయా25:1).

యెహోవాకు సుత్తికలుగును గాక! ఆయన ప్రభులకు ప్రభువును రాజులకు రాజునైయున్నారు. "శ్రీమంతుడును అద్వితీయుడునగు సర్వాధిపతి యుక్తకాలములయందు ఆ ప్రత్యక్షతను కనబరుచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నారు"(1యోహాను 20:28).

మనము ప్రభువును ఘనపరచి సుత్తించువారము. అను దినము మనం పాడేసుత్తిగీతముల ద్వారా యిది జరుగును. హెబ్రీపత్రిక లేఖకుడిట్లు హెచ్చరించుచున్నాడు; కాబట్టి ఆయన ద్వారా మనముదేవునికి ఎల్లప్పుడును సుత్తియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము"(హెబ్రీ13:15). పేతురు ఇట్లనుచున్నాడు. "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధజనమును దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు"(1పేతురు 2:9). భక్తి, పరిశుద్ధ జీవితముద్వారా ఆయనను ఘనపరుచుదుము. సంఘముగా కూడి వచ్చినప్పుడాయనను సుత్తించుదుము. ఆయన సుత్తినొంద దగినవాడు.

**ఆయన ఆశ్చర్య కార్యములు చేసినాడు**

1.ఆయన భూమిని,మానవుని సృజించారు(ఆది.కా.1).

2.ఆయన నోవాహును అతని కుటుంబమును జల ప్రళయమునుండి రక్షించారు.

3.ఆయన ఇశ్రాయేలీయలను బానిసత్వమునుండి రక్షించారు.

4.ఆయన ఇశ్రాయేలీయులకు కానాను దేశమునను(గ్రహించెను.

5.ఆయన మన పాపముల నిమిత్తము తన కుమారుని బలియిచ్చారు (2కొరింథీ 5:21).

6.ఆయన యేసును మృతులలో నుండి లేపారు(1కొరింథీ 15:1-4).

7.ఆయన మనకు రక్షణ మార్గమునను(గ్రహించారు(యోహాను 14:6; మార్కు 16:16).

**ప్రభువు యొక్క ఆలోచనలు యదార్థము**

పరలోకమందున్న దేవుడు యదార్థవంతుడు.ఆయన నమ్మకమైన దేవుడు.ఆయన నమ్మదగినవాడు.ఆయన శాసనములను,మాటలను మనము నమ్మవచ్చును.యేసు పరమందున్న తండ్రికి చేసిన ప్రార్థనలోని మాటలను గమనించుము."సత్యము నందు వారిని ప్రతిష్ఠించుము;నీవాక్యమే సత్యము"(యోహాను 17:17).సత్యము మానవుని పాపమునుండి వేరు చేయగలదు."మీరు సత్యమును గ్రహించె దరు,అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32).సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్రపరచుకొనినవారై యుండి యొకనినొకడు హృదయపూర్వకముగాను,మిక్కటముగాను ప్రేమించుడి" (1పేతురు 1:22).మన రక్షణ కర్తయైన దేవుని ఎల్లప్పుడు స్తుతింతుము గాక!

-లోయ్ మిచ్చెల్

## ఆయన రాజ్యమును మొదట వెదకాలి

## (The Kingdom Must be Frist)

యేసు ప్రభువు గొప్ప ప్రసంగము చేయుచు, "మీరు ఆయన రాజ్యమును,నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును"అని చెప్పారు(మత్తయి 6:33).ఆ రోజులలోను,ఈ రోజులలోను కూడా యిది ఎక్కువ నిర్లక్ష్యము చేయబడుచున్న ఆజ్ఞయైయున్నది.అయితే మన జీవితములో దేవుని రాజ్యము అత్యంత ప్రాధాన్యమైనదై యుండాలి.

రాజ్యము యొక్క ప్రాముఖ్యతను గూర్చి బోధించుచూ మత్తయిసువార్త13వ అధ్యాయములో యేసు అనేక ఉపమానములు వినియోగించారు.ఈ బోధ

మధ్యలో దాని భావమును గూర్చి తన శిష్యులకు చెప్పారు(మత్తయి13:36-43)).గురుగులను గూర్చి చెప్పిన ఉపమానములో దానిలోని భాగములను వివరించారు.గోధుమలు గురుగులు విభిన్నములు.క్రొత్తనిబంధ యంతటితో కలసి ఈ ఉపమానము నిత్యప్రాముఖ్యతనుక కలిగియున్న ఒకే ఒక్క సంస్థ యున్నది యని బోధించుచున్నది.గనుక దేవునికి ప్రీతికరముగా యుండగోరువాని హృదయములో దానికి మాత్రమే స్థానము ఉండాలి.మొట్ట మొదట ఆయన రాజ్యము మన హృదయాల్లో ఉండాలి.

క్రీస్తు పూర్వము 600 సం॥లో 18 సంవత్సరముల వయస్సుగల దానియేలు యూదా జనాంగములో బాని సత్వములో యుండెను.అతడు రాజవంశీయుడు.దేవునిచేత అనుగ్రహింబడిన జ్ఞానమును సకల శాస్త్ర ప్రవీణతను కలిగి యుండుటయే గాక దానియేలు సకల విధములైన దర్శనములకు స్వప్నములకు భావము చెప్పే జ్ఞానము కలిగియుండెను (దానియేలు 1:17). దానియేలు గ్రంథము రెండవ అధ్యాయములో నాలుగు భూసామ్రాజ్యములు,గ్రీకుసామ్రాజ్యము,రోమా సామ్రాజ్యము అనునవి చెప్పబడెను.ఆ నాల్గవరాజుల కాలములో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును.దాని కెన్నటికి నాశనము కలుగదు అని అతడు ప్రవచించెను (దానియేలు 2:44).అది నాశనము లేనిది,అపజయము నొందనిది నిత్యము వుండునట్టిది.

అయితే దానియేలు చెప్పిన రాజ్యము యేది?దానిని గూర్చి మత్తయి 16:13-19లో చెప్పబడినది.అక్కడ రాజ్యము-సంఘము అను పదములు సరిసమానముగా యేసు ఉపయోగించెను. ఒకడు రాజ్యములో ప్రవేశించుటకు సంఘములో ప్రవేశించుటకు ఒక్కటే చేయవలెను.సంఘములో యున్నవారు ఎట్లు రక్షింపబడుదురో,రాజ్యములో యున్నవారు అట్లే రక్షింపబడుదురు. అందువలన రాజ్యము క్రీస్తు రక్తముచే కొనబడిన సంస్థయైయున్నది(అపొ.కా 20:28).అది క్రీస్తు యొక్క ప్రశస్త శరీరము(ఎఫెసీ 1:22-23),దేవుని యొక్క కుటుంబము(1తిమోతి 5:1-2). సరియైన ఫలములు ఫలించు ద్రాక్షతీగయై యున్నది(యోహాను 15:1-4).

సంఘము రాజ్యమై యున్నందున,దానికొక ప్రత్యేకమైన రాజు ఉన్నాడు (క్రీస్తు),ప్రత్యేకమైన భూభాగమున్నది(సంఘము-విశ్వవ్యాప్తము), ప్రత్యేక పౌరులున్నారు(క్రైస్తవులు)ప్రత్యేక రాజ్యాంగము(క్రొత్తనిబంధన)యున్నది.రాజ్యము సామాన్యమైనది కాదు,భూసంబంధమైనది కాదు.క్రైస్తవుడైన వాడు

సంఘముతో తనకేమి పనిలేదని చెబితే, రాజ్యము యొక్క ప్రాముఖ్యతను ఎరిగిన వాడు కాదు.

### అది క్రీస్తుది గనుక ప్రాముఖ్య మైనది

రాజ్యము క్రీస్తుకు చెందుతాది (అపొ.కా.20:28).అది దైవికమైన పర లోక రాజ్యము(యోహాను 18:36).అది ఈ లోకములో యున్నదిగాని దాని అధి కారమంతయు పరలోకములో యున్నది. అందువలననే క్రైస్తవుజీవితంలో అది మొట్టమొదటయుండాలి.

నీవెరుగని వాడెవడైన నీవు అనుసరించుటకు కొన్ని నియమముల నిచ్చియుండిన యెడల,వాటిని బహుశ నీవు మనస్కరించి యుండకపోవచ్చును. నీ భార్య యిస్తే జాగ్రత్తగా ఆలోచిస్తావు. అయితే ప్రభుత్వ ఉద్యోగి గాని,పోలీసు అధికారిని గాని వాటిని యిస్తే,అనుసరిం చక పోవుటవలన కలుగు పర్యవసానము లను బట్టి వాటికి లోబడుదువు.క్రీస్తు యొక్క సంఘములో యున్నవారు అనుస రింపదగిన సూత్రములను ఏ మానవుడు ఇయ్యలేదు.రాజ్యము క్రీస్తుకే చెందును. ఆయన తన పవిత్రరక్తము వలన మాన వుని రక్షించారు.గనుక అతని జీవితంలో ఆయన సంఘమైన రాజ్యము మొదట యుండాలి.

### అది స్థాపించబడిన కారణ ములను బట్టి ప్రాముఖ్యమైనది

నశించకుండా రక్షింపబడి సుర క్షితమైన స్థావరములో యుండగోరు వారందరికి దేవుడు సంఘమును సంకల్పించారు(యోహాను 3:5).ఈ లోక పొలములో ఉన్న ఏకైక మంచి విత్తన ములు రాజ్యనివాసులు,రాజ్యములో లేని వాడు నిస్సారమైన,నిష్ఫలమైన విత్తనము. వ్యక్తిగత రక్షణను కోరువాని క్షేమార్ధము దేవుడు తన రాజ్యమును స్థాపించెను.

రక్షింపబడిన వారు యేసు యొక్క సువార్తను ప్రకటించాలి.పాపము నుండి రక్షింప బడినవాడు స్వార్ధపరుడై ఆ రక్షణను తన యొద్దనే ఉంచుకొన రాదు.యేసుకు పనివారు అవసరము (లూకా 10:2). ఆయన శిష్యులు సర్వలోకమునకు సువార్త బోధించాలని ఆయన ఆజ్ఞాపించారు(మార్కు 16:15).

గాయపరచబడిన వారికి వైద్య శాలగా దేవుడు సంఘమును సంకల్పించారు(యాకోబు 1:27;గలతీ 6:10).సంఘము సాంఘిక పరిచర్య చేయు ఒక సంస్థకాదు.గాని ఆపదలలో యున్నవారికి అది సహాయము చేయును. ఆపదలలో యున్న వారిని చూచియు సహాయము చేయకపోతే అది క్రియలు లేని విశ్వాసమగును(యాకోబు 2:14-18).దేవుని చిత్తమును నెరవేర్చుచు దాని ప్రయోజనమును పూర్ణము చేసిన యెడల

దేవుడు ఘనపరచబడును.

**సంఘము యొక్క గమ్యమును బట్టి అది ముఖ్యమైనది;**

క్రీస్తుమరల వచ్చినప్పుడు ఆయన రాజ్యమును తండ్రియైన దేవుని కప్పగించును. అప్పుడు అంతము వచ్చును అని పౌలు తెలియజేసాడు(1 కొరింథీ 15:24). మనము బ్రతికి యుండగా రాజు కొరకు పనిచేయాలి. ప్రతి క్రైస్తవుడు క్రీస్తువలె"పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను;రాత్రి వచ్చు చున్నది,అప్పుడెవడును పనిచేయలేడు" అని చెప్పగలగాలి(యోహాను 9:4). భూమి పైనున్న ప్రతివక్తికి ఒక జీవితము, కొన్ని తలాంతులు ఇయ్యబడ్డాయి.ఒకని జీవితం అంతమయ్యేసరికి అతడు పని చేసే టైమ్ ముగియును,గాని పునరుత్థాన దినమొకటి వచ్చును(యోహాను 5: 28-29).అప్పుడు అందరు రాజు యొక్క సింహాసనము యెదుట నిలువబడు దురు.(మత్తయి 25:31-34).

చివరగా రాజ్యము తండ్రికి అప్పగించబడినను,రాజ్యములోయున్న వారందరు రక్షింపబడుదురు అని 1కొరింథీ 15లో బయలుపరచబడినది. గోధుమల నుండి గురుగులను దూతలు పోగుచేసి నిత్యనరకాగ్నిలో వాటిని కాల్చి వేతురు.నీతిమంతులైతే సూర్యుని వలె తేజరిల్లుదురు.రాజ్యము నిశ్చలమైనది, అది నాశనము లేనిది(హెబ్రీ 12:28; దానియేలు 2:14).

రాజ్యము ఏమైయున్నదో,అది ఎవరిదో,ఎందువలన అదియున్నదో,ఎక్క డికి వెళ్ళుచున్నదో గమనించిన తరువాత దానిని మన జీవితంలో మొదట యుంచాలి.రాజ్యము యొక్క రాజే మనలను దానిలోనికి ఆహ్వానించుచున్నం దున దానిలో ప్రవేశింపకపోతే అది ఎంత దౌర్భాగ్యము!

-నీల్ పోల్లార్డ్

## యేసు ఎక్కడ పాలించుచున్నారు?
## (Where is Jesus Reighning?)

క్రీ॥శ 33లో పెంతుకొస్తు దినమున దేవుడు క్రీస్తును దావీదు సింహా సనము మీద కూర్చుండబెట్టుదునను మాటను పేతురు వక్కాణించాడు(అపొ. కా.2:30-35).దావీదు తన్ను గూర్చిగాక యేసును గూర్చి పలికెనని చెబుతు కీర్తన 16:8-11వచనములనతడు ఎత్తిచూపిం చాడు.

అపొస్తలులు బోధించిన సువార్తను విని మూడువేల మంది పెంతుకొస్తు దినమున క్రీ॥శ 33లో యెరుషలేములో బాప్తిస్మము పొందగా క్రీస్తుయొక్క ఏలు

బడి ఆరంభమాయెను(అపొ.కా. 2:37-47). ఆయన తన శత్రువులను తన పాదముల క్రింద పాదపీఠముగా ఉంచు వరకు ఆయన ఏలుబడికొనసాగును (అపొ.కా. 2:34-35). "ఎందుకనగా తన శత్రువులందరిని తన పాదములక్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయ బడు శత్రువు మరణము"(1 కొరింథీ 15: 25).

అయితే యూదులు ఆయనను సిలువ వేసి చంపినందు వలన ఆయన తన రాజ్యస్థాపనను వాయిదావేసుకొనెనని కొందరు చెప్పెదురు. "దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్య సంకల్పమును"యిది నిష్ప్రయోజనము చేయుచున్నది. గనుక కొందరు తలంచు నది బైబిలు వ్యతిరేకము(ఎఫెసీ 3:10). పై వారి అభిప్రాయమును బట్టి యేసు తన రాజ్యమును ఇంకా స్థాపించిన ప్పుడు భూమి మీద యెరుషలేము నుండి వెయ్యినంవత్సరములు ఆయన పాలించును. యిది ప్రఖ్యాత సిద్ధాంతము గాని దానికి బైబిలు ఆధారము యేమి లేదు. నిజానికి అది బైబిలు విరుద్ధము, పెంతుకొస్తుకు ముందు దేవుని రాజ్యము ఆసన్నమై యున్నదని చెప్పబడిన వాక్యము లకిది విరుద్ధము. పెంతెకొస్తు తరువాత రాజ్యము స్థాపింపబడి యున్నట్లు చెప్పు వచనములకిది విరుద్ధము(కొలస్స 1:13; ప్రకటన 1:9).

యేసు మరలవచ్చినప్పుడు నిజంగా యేరుషలేములో సింహాసనముపై యుండి ఏలుబడిచేయుట సాధ్య పడదు. యిర్మియా22:28-30 యిది సత్యమని నిరూపించుచున్నది. "కొన్యా అను యితడు హేయమైన ఓటి కుండ వాడా? పనికిమాలినఘటమా? అతడును అతని సంతానమును విసరివేయబడి, తామెరుగని దేశములోనికి ఏలత్రోయ బడితిరి? యెహోవా ఈలాగు సెలవిచ్చు చున్నాడు-సంతాన హీనుడనియు,తన దినములలో వర్ధిల్లని వాడనియు ఈ మనుష్యుని గూర్చి వ్రాయుడి;అతని సంతానములో ఎవడును వర్ధిల్లడు, వారిలో ఎవడును దావీదు సింహాసన మందు కూర్చుండడు;ఇక మీదట యూదాలో ఎవడును రాజుగా ఉండడు". కొన్యా దావీదు నుండి ఉద్భవించాడు, యేసు దావీదు సంతతివాడు(మత్తయి 1:6-12).

యేసుక్రీస్తు ఇప్పుడు ఒక ఆత్మీయ రాజ్యమును ఏలుచున్నాడనుటకు యిది తిరుగులేని రుజువు. ఆ రాజ్యమే ఆయన సంఘము. ఆయన మృతులలో నుండి లేచిన తరువాత పెంతెకొస్తు దినము నుండి ఆయన దానిని పాలించు చున్నారు. ఆయన మరల వచ్చితన పరి

శుద్ధులను తనతో కూడ తీసికొని వెళ్ల వరకు పాలించుచు యుండును. ఆయన రాకడకుముందు చనిపోయిన భక్తులును, ఆయన వచ్చేసరికి సజీవులై యున్నవారిని ఆయన తనతో కొనిపోవును " కాగా సదా కాలము మనము ప్రభువుతో కూడ యుందుము"(1థెస్స 4:14-17).

నిజానికి ఇప్పుడు యేసుప్రభువు రాజులకు రాజుగాను ప్రభువులకు ప్రభువుగాను పాలించుచున్నారు(1తిమో 6:15;ప్రక 19:16). ఆయన రాజ్యములో ప్రవేశించాలంటే మనము ఆత్మమూలము గాను నీటిమూలముగా తిరిగి జన్మించాలి (యోహాను 3:5). మరియు అంతము వరకు నమ్మకముగా యుండాలి. "మనమాయనతో కూడ చనిపోయిన వారమైతే ఆయనతో కూడ బ్రతుకుదుము. సహించిన వారమైతే ఆయనతో కూడ ఏలుదుము. ఆయనను ఎరుగమంటే మనలను ఆయన యెరుగననును"(2 తిమో 2:11).

-బిల్‌నిక్స్

## ప్రార్థనలో మాదిరి
### (An Example in Prayer)

స్తెఫను ధైర్యశాలి. అతడు ప్రజల యెదుట అనేక గొప్పసూచక క్రియలను మహత్కార్యములను చేయుచుండెను (అపో.కా. 6:8). దేవదూషణచేయు చున్నాడని యూదులు అతని మీదనింద మోపి వారి సమాజమందిరము యెదుటకు కొని పోయిరి. "ఈ మాటలు నిజమేనా?"యని అతని నడిగినప్పుడు అతడు అబ్రాహాము గూర్చి వారికి తెలియజేసాడు. దేవుడు అబ్రాహామును పిలువగానే అతడు దేవుడు చూపు ప్రదేశమునకు లేచి వెళ్ళెనని చెప్పెను(అపో.కా. 7:4). స్తెఫను యోసేపును గూర్చియు, మోషేను గూర్చియు కూడ వారికి చెప్పెను. మరియు సర్వోన్నతుడగు దేవుడు హస్తకృతములైన ఆలయములో నివసింపడని వారికి తెలియజేసెను(అపో.కా. 7:47-51). తదుపరి అతడు తన స్వర మును మార్చి,"ముష్కరులారా,హృదయ ములను చెవులను దేవునివాక్యమునకు లోపరచనొల్లని వారలారా"యని వారిని గద్దించాడు(అపో. కా. 7:51). తనను నిందించువారు దేవుడు ఆలయములలో నివసింపడని గ్రహించారు గాని అతని మాటలు వారికి నచ్చలేదు. వారతని మాటలు విని కోపముతో మండిపడ్డారు (7:54). అతని చూచి పండ్లుకొరికారు, చంపబూనుకొన్నారు. పట్టణపు వెలుపలికి అతని వెళ్లగొట్టి రాళ్ళురువ్వి చంపారు (7:57).

## స్తెఫను యొక్క ప్రార్థన

పరలోక దృశ్యమును దేవుడతనికి ఆ సందర్భములో చూపించారు. దేవుని కుడి పార్శ్వమున యేసు నిలువబడియుండుట అతడు చూచాడు(7:55). ఆ దృశ్యము వలన అతడు పొందుచున్న ఘోర హింసను తట్టుకొన గలిగాడు. స్తెఫను యొక్క ప్రార్థన చాలా సింపుల్‌గా యున్నది.

"అతడు మోకాళ్లూని-ప్రభువా, వారిమీద ఈ పాపము మోపకుమని గొప్పశబ్దముతో పలికి నిద్రించెను" (7:60). ఈ మాటలు చెప్పి పాపముతో నిండియున్న ఈ దుష్టలోకమునుండి మొట్ట మొదట హతసాక్షి నిష్క్రమించెను.

మిమ్మును దూషించువారి కొరకు ప్రార్థించుడియని యేసు కొండ మీద చేసిన ప్రసంగములోని మాటలను ఇక్కడ మనము ఆచరించుట చూడగలము(5:44). ఈ భూమిపై మన కాలం అంతమయ్యిన తరువాత స్తెఫనును మనం కలిసికొన ఎదురుచూచుచున్నామా? క్షేమాగుణము హీరోలకే తగును. దాని వలన రెండవ చెంపకూడ మనము త్రిప్పగలము.

క్షేమగుణము వలన మన శత్రువులను దూషింపక క్షమించగలము. ఈ జీవిత శోధనలను ఎదుర్కొన గలము. మన ప్రవర్తన అంతయు చక్కగా తీర్చి దిద్దబడును. మనము స్తెఫనును జ్ఞాపకము చేసుకొని క్షేమగుణమును అలవరచుకొందము. మనకు కీడుచేయు వారిని నిజంగా క్షమించాలంటే బహుశ ఒక జీవితకాలము పట్టును. అయితే అది ఈ లోకంలోను, రాబోవు లోకంలోను కూడ మనకు మేలు చేకూర్చును!

-బెట్టీటక్కర్

# అభివృద్ధి చెందుచున్న సంఘలక్షణములు
## (Marks of a Growing Church)

క్రీస్తుసంఘము ఆరంభమైన పెంతుకొస్తునాడు మూడువేల మంది బాప్తిస్మము పొందుట మనము చూడగలము. వారుసంఘముతో చేర్చబడిరి. నాటి నుండి గొప్ప అభివృద్ధి జరుగుట మనము గమనించగలము. రెండు అధ్యాయముల తరువాత 5 వేలమంది సంఘముతో చేర్చబడుట మనము గమనించగలము (అపొ.కా. 4:4). దీని తరువాత నాలుగు సందర్భములలో యెరూషలేములోని సంఘము వృద్ధియగుటమనము గమనించగలము(అపొ.కా. 6:1,7;7:17 ;9:31). యెరూషలేములోని ఆదిమ క్రీస్తు సంఘము ఎట్లు అభివృద్ధిజెందినదో అదే సూత్రములు నేటికిని వర్తించును(అపొ.కా 2:42-47).

## ఎడతెగక యుండిరి

"వారు అపొస్తలుల బోధయం దును,రొట్టెవిరుచుట యందును,ప్రార్థన చేయుటయందును ఎడతెగకయుండిరి" (అపొ.కా. 2:42).క్రైస్తవులు దేవుని వాక్య జ్ఞానము నందు అభివృద్ధిజెందునట్లు వారు తరుచు కూడుకొనుచుండిరి. ఈ రీతిగా వారి ఒండొరుల సహవాసము బలపడెను. సంఘము కూడుకొనునప్పు డెల్లా సభ్యులందరు హాజరయ్యేవారు.

క్రికెట్ మేచ్‌కు ఆటగాళ్ళు మాత్రమే హాజరైతే ఆ ఆటయొక్క పరిస్థితి, క్రికెట్ క్లబ్ యొక్క పరిస్థితి దీనముగా యుండును. అదేరీతిగా సంఘసభ్యులు కూటములకు ఆరాధనకు హాజరుకాక పోతే సంఘము అభివృద్ధిజెందుట కష్టము.

## భయము కలిగియుండిరి

"అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేకమహత్కార్యము లును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను"(అపొ.కా. 2:43).ప్రతి సభ్యుడు భయముకలిగి యుండకపోతే సంఘము అభివృద్ధి కాజాలదు."పగ తీర్చుట నా పని,నేనే ప్రతిఫలమిత్తున నియు మరియు ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన వానిని ఎరుగుదుముగదా. జీవముగల దేవుని చేతిలోపడుట భయంకరము"(హెబ్రీ10: 30-31). ఈ లోకస్థులకే తీర్పు తీర్చబడు నని మనం తరుచు అనుకుంటాము గాని ఈ వచనం అయితే ప్రభువు తన ప్రజలకు తీర్పుతీర్చునని చెప్పుచున్నది. ప్రభువు యొక్క ఉగ్రతను బట్టి పౌలు బలమైన సువార్తచేయగలిగెను. "కావున మేము ప్రభువువిషయమైన భయమునెరిగి" అని 2కొరింథీ5:11లో అతడు చెప్పుచున్నాడు. దేవుని గూర్చిన సరియైన భయము కలిగి యున్నప్పుడు సంఘములు అభివృద్ధి జెందును".

## ఆదుకొనుచుండిరి

"విశ్వసించిన వారందరు ఏకముగా కూడి తమకు కలిగిన దంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చర స్థిరాస్తులను నమ్మి అందరికిని వారివారి అక్కరకొలది పంచిపెట్టిరి"(అపొ.కా. 2: 44-45). సంఘము ఒక సంస్థకంటే గొప్పది. అది ఒక కుటుంబము!ఆదిమ యెరూషలేము సంఘములో ఒకరినొకరిని గూర్చి ఎక్కువ ఆసక్తి కలిగియుండిరి. దాతృ త్వము ఒక్కటి మాత్రమే సరిపోదు. గాని అదిలేకుండా సంఘము అభివృద్ధి జెందదు (1యోహాను 3:17;ప్రక2:4;యాకోబు 6:10).

## ఐక్యత కలిగియుండిరి

"మరియువారేక మనసన్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు

దేవుని స్తుతించుచు ప్రజలందరివలన దయపొందిరి"(అపొ.కా. 2:46).

"సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంతమేలు ఎంతమనోహరము' అని దావీదు మహారాజు వ్రాసాడు(కీర్తన 133:1). సహోదరులలో ఐక్యత లేని యెడల సంఘము అభివృద్ధి కాజాలదు.

**ప్రజాదరణ కలిగియుండిరి**

వారు"ప్రజలందరి వలన దయ పొందినవారై ఆనందముతోను నిష్కపట మైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను"(అపొ.కా. 2:47). సమాజమునకు వేరై సంఘము అభివృద్ధి జెందును. అది సమాజమునకు కనబడాలి(మత్తయి 5:13-14). యెరూషలేము క్రీస్తుసంఘము క్రీస్తు కొరకు ప్రత్యేకముగా జీవించుచున్న సంఘము(1పేతురు2:9). క్రీస్తును సమాజమునకు చూపించుచుండిరి.

**సువార్తచేయు సంఘము**

అనుదినము రక్షణపొందుచున్న వారిని ప్రభువు వారితో చేర్చుచుండెను. సువార్తను ప్రకటించుచు సభ్యులు తీరిక లేకయుండిరి. వారికి హింసలు కలుగగా చెదరిపోయినవారు వాక్యము ప్రకటించుచు, ఆత్మలను సంపాదించుచు సంచరించుచుండిరి(అపొ.కా. 8:4).

నాడు యెరూషలేము సంఘము వలె నేడుమనమును అభివృద్ధి జెందాలంటే వారివలెనే నేడు మనము ఉండాలి. పనిచేయాలి. సువార్త వినకుండా లక్షలాది ప్రజలు మరణించుచున్నారు.

-ఇయన్ మెక్ఫర్సన్

# నిజమైన ప్రేమ

## (True Love)

బైబిలు నిజమైన ఒక ప్రేమ గ్రంథమై యున్నది. వివాహితులైన దంపతులు ఒండొరులను ప్రేమించుదురని, కలసి సంతోషముగా యుందురని అది చెప్పుచున్నది(ప్రసంగి 9:9). ఇస్సాకు రిబ్కాను ప్రేమించెను. ఆమె అతనికి సంతోషమిచ్చెను(ఆది.కా. 24:67). హిత్తీయుడైన ఊరియా తన భార్యయైన బెత్షెబాను ప్రేమించి,ఆదరించెను(2సమూ 12:3). సొలొమోను భార్య అతనికి అందమైన లేడివలె యుండెను. అతడామెను ప్రేమించెను(సామె 5:19). నిజమైన ప్రేమ లక్షణములను బైబిలు ఇట్లు తెలియజేయుచున్నది.

**నిజమైన ప్రేమ త్యాగపూరిత మైనది**

ఎంతైన త్యాగము చేయుటకది సంశయించదు. "నేను నా భార్యను చాలా

ఎక్కువగా ప్రేమించుచున్నానని"ఒకడు తన మిత్రుని యొద్ద ఒప్పుకొనెను."క్రీస్తు సంఘమునుప్రేమించినంతగా నీవామెను ప్రేమించుచున్నావా?యని అతని మిత్రు డతనిని అడిగెను.బహుశ అంత లేదేమో యని అతడు జవాబిచ్చెను."అట్లయితే నీవామెను ఇంకా ఎక్కువ ప్రేమించాలి" యని అతనికి సలహా ఇయ్యబడెను.

బైబిలు ప్రకారమైన ప్రేమను గ్రహించుకొనిన భర్త ఆమెకొరకు అతని ప్రాణమును సయితము అర్పించును. భార్య కూడ తన భర్త కొరకు అట్లే చేయును(1యోహా 3:16;రోమా5:7). అత్యంత త్యాగము చేయుట మట్టుకు సిద్ధ పడిన వ్యక్తి తన భార్యకొరకు లేదా భర్త కొరకు స్వల్ప విషయములలో తప్పక త్యాగము చేయ వీలగును.తద్వారా వారిద్దరు దేవునికి మరింత దగ్గరగా చేరు కొందురు.యాకోబు రాహేలును ఎంత ప్రేమించాడంటే ఆమెకొరకు 14 సంవత్స రములు లాబానుకు కొలువుచేసాడు.

## నిజమైన ప్రేమ పట్టువిడువదు

అది ఎంత దూరమైనా పయనించును. ప్రేమ వలన పరిష్కారము లభించును. "ప్రేమ అన్నిటిని తాళుకొనును,అన్నిటిని నమ్మును,అన్నిటిని నిరీక్షించును,అన్నిటిని ఓర్చును.ప్రేమ శాశ్వతకాలముండును" (1కొరింథీ13:7-8).అది విడిచిపెట్టి వెళ్ళిపోదు(మత్తయి19:6-9;రోమా7:2). పక్షవాయువుగల రోగియొక్క నలుగురు మిత్రులు ప్రేమ వలన అతడు స్వస్థత పడుటకు మార్గమును కనుగొన్నారు.నిజ మైన ప్రేమ సృజనాత్మకమైనది.వారు ఇంటిపై కప్పును విప్పి అతని మంచ మును యేసు వున్న చోటుకు దింపారు (మార్కు2:4).అవిశ్వాసియైన భార్యగాని భర్తగాని విశ్వాసి అయ్యే వరకు నిజమైన ప్రేమ ప్రయత్నిస్తాది.నిజమైన ప్రేమ క్రైస్తవ పందెములో వెనుకంజ వేయదు, అపవాది తో చేయు పోరాటములో వెనుకంజ వేయదు (1కొరింథీ 9:24-27).

## నిజమైన ప్రేమ అనేక సంగతులను ఆకళించుకొనును

తనలో ఇముడ్చుకొనును.పౌలు కళంకమైనను,మచ్చయైనను,ముడతయైె నను లేని ప్రేమను గూర్చి చెబుతాడు (ఎఫెసీ5:27).ఉతికి ఇస్త్రీ చేయబడిన వస్త్రము కళంకము,ముడత లేక ఎట్లుం డునో వివాహితులైన దంపతులు అట్లు జీవిస్తు పరలోకము వైపు పయనించాలి. మరల వయసు మీరిన కొలది ముడతలు మచ్చలు కలిగినను వీటన్నిటిని అధిక మించి ప్రేమ పయనించును.ఒకరి పొరబాట్లను మరొకరు కప్పి వుంచుకొం దురు(కీర్తన19:12).ప్రేమ అనేక పాపములను కప్పును(1పేతురు 4:8).

-ఎలెన్ వెబ్‌స్టర్

# సంక్షిప్త వార్తలు

2017 ఫిబ్రవరి 16,17 తేదీలలో నార్త్ ఇండియ బైబిల్ లెక్చరర్‌షిప్ పంజాబు లోని చండిగర్ మహాపట్టణములో నిర్వహించబడెను. ఉత్తరభారతదేశములో క్రీస్తుసంఘపరిచర్యలు ఎక్కువగా విస్తరించకపోయినను ఆ లెక్చరర్‌షిప్‌కు పలువురు అమెరికా,భారతదేశ సహోదరులు హాజరైరి.ఆ రెండు రోజులలోను వాక్యపరిచర్య చేయుటకు రిక్కీగూటం గారు 12 తేదీన కాకినాడ నుండి బయలుదేరి ఢిల్లీలో సహోదరులతో కొంత సమయం గడిపి చండిఘర్ చేరుకొనిరి.రిక్కీగూటం గారితో సోదరులు వినయ్‌డేవిడ్,ఫ్రాన్సిస్‌డేవిడ్(ఢిల్లీ), ఎరిక్‌వోస్‌బర్గ,జెర్రీబేట్స్,రస్సెల్‌బెల్(యు.ఎస్.ఏ),ఎర్నెస్ట్‌గిల్(పంజాబ్)గార్లు వాక్యపరిచర్య చేసిరి.

ఎర్నెస్ట్‌గిల్ గారు చాలా కాలమునుండి పంజాబ్‌లో సువార్తపరిచర్యలు కొనసాగించుచున్నారు.పంజాబ్ రాష్ట్రములో తొలుత అమృత్‌సర్‌లో యున్న రూబిన్ మసీహ్ గారి ద్వారా చార్ల్సుస్కాట్ గారి యొక్క కృషివలన క్రీస్తుసంఘము స్థాపించబడెను.రూబిన్ మసీహ్ గారు పలుమారులు కాకినాడలో జరుగుచున్న బైబిలు లెక్చరర్‌షిప్‌లకు హాజరయ్యేవారు.ఆయన మరణించగా ఆయన కుమారుడు క్రీసు పనిని కొనసాగించుచున్నారు.

చండిగర్‌లో ఎర్నెస్ట్‌గిల్ గారు కొంతమంది యువక సువార్తికులను తయారుచేసి వారికి సమీపముగా యున్న పాకిస్థాన్ గ్రామములలో వారి ద్వారా సువార్త కొనసాగించుచున్నారు. పాకిస్థాన్‌లో జరుగుచున్న పనికి **సత్యవాణి-క్రీస్తుసంఘము** నుండి ప్రతినెల కొంత ఆర్థిక సహాయము నందిచుటకు స్థానిక సంఘము తీర్మానము చేసికొనిరి.చండిగర్‌లోని పని ముగించుకొని రిక్కీగారు ఎరిక్ వోస్‌బర్గ్ గారితో కలసి ఆగ్రాలోయుండి ఒక ప్రభువుదినము అక్కడనున్న చిన్న సంఘముతో రొట్టె విరిచి తదుపరి ఒరిస్సాలోని రూర్కెలా,బొలాంగీర్ ప్రాంతములలో యున్న సహోదరులను దర్శించి,హెచ్చరించి 23వ తేదీ సాయంకాలానికి కాకినాడ చేరుకొనిరి.

24వ తేదీ శుక్రవారం **సత్యవాణి-క్రీస్తుసంఘ** ఆవరణలో సువార్తికుల సదస్సు ఘనముగా జరిగెను.తెలంగాణ,ఆంధ్ర,ఒరిస్సా రాష్ట్రముల నుండి పలువురు సువార్తికులు హాజరైరి.సోదరులు టి.నతానియేల్,జి.తిమోతిపాల్,రిక్కీ గూటం,ఎరిక్

వోస్‌బర్గ్ గార్లు చక్కటి వాక్యపరిచర్య చేసిరి. అమెరికానుండి వచ్చిన ఎరిక్ గారు రెండవతిమోతి పత్రికలోని 2,3,4 అధ్యాయములపై ఆధారపడి సువార్తికులకు ప్రయోజనకరమైన మంచి ఉపదేశములనందించిరి. హాజరైనవారందరు ఆత్మీయముగా లబ్ధిపొందిరి. తదనంతరము కొందరికి సైకిళ్ల, కుట్టుమిషన్లు రిక్కీగారు బహూకరించిరి. స్థానిక సంఘము హాజరైనవారందరికీ మంచి భోజనసదుపాయము కల్పించిరి. సువార్తికుల సదస్సులో చక్కటిపాటలు, ప్రార్థనలు వగయిరా సోదరులు యస్. యేసురత్నం, వి. సత్యానందం గార్లు నడిపించిరి. సాయంకాలం తేనీటి పానీయ ములతో సువార్తికుల సదస్సుముగిసెను. 25వ తేదీ మధ్యాహ్నం సోదరులు ఎరిక్ గారు అమెరికాకు తిరిగి ప్రయాణమై, 27వ తేదీ ఉదయానికి అమెరికా క్షేమముగా చేరుకొనిరి.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. AP/KD-02/2015-17
Date of Posting: 14 & 15th every month

From :
**SATYAVAKKU**
P.O. Box 80, Kakinada - 533 001



Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambamurthy St., Kakinada - 533 004.